క్లుప్తంగా

నేడు సాయిబాబా జయంతి వేడుకలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో సాయిబాబా జయంతి వేడుకలను నేడు(శుక్రవారం) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్చకులు ఎల్లాప్రగఢ బాను ప్రకాశ్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకాలు, అర్చనలను నిర్వహించనున్నామన్నారు. అనంతరం మహాఅన్నదాన ప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ



వెంకటాపురం(ఎం): మండల విద్యాశాఖాధికారిగా పాలంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాళ్లపల్లి ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనగాం బాబురావు, రాజయ్య, కమలాకర్, శ్రీనివాస్, విష్ణు, సర్వర్ అహ్మద్, సీఆర్పీలు కుమార్ పాడ్య, గుగులోతు దేవేందర్, దేవి, మౌనికలు ఎంఈఓను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఈఓగా సత్యనారాయణ



వెంకటాపురం(కె): మండల ఎంఈఓగా జీవీవీ సత్యనారాయణ గురువారం బాధ్యతలను స్వీకరించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పీజీహెచ్ఎంగా జీవీవీ సత్యనారాయణ విధులను నిర్వహిస్తున్నారు.

ఏటూరునాగారం ఎంఈఓగా మల్లయ్య



ఏటూరునాగారం: మండల విద్యాశాఖాధికారిగా కొయ్యాడ మల్లయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, మల్లయ్యను తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లె నాగరాజు, భూక్యా సారంగపాణి మాట్లాడుతూ.. మండలంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సంఘం తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఉపాధ్యాయులు కొర్ర రాజన్న, బానోత్ సూర్య, పోశెట్టి రామారావు, మామిడి తిరుపతి పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యాలయంలో చోరీ

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ల్యాప్‌ట్యాపులు చోరీకి గురయినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 5న విద్యాశాఖ కోఆర్డినేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం 5 ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేసింది. ల్యాప్‌ట్యాప్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ బీరువాలో భద్రపరిచారు. ఈ నెల 10న బీరువా తెరిచి చూడగా మూడు ల్యాప్‌ట్యాప్స్ మాత్రమే ఉన్నాయని మిగతా రెండు ల్యాప్‌ట్యాప్‌లు కనిపించకుండా పోయాయని అన్నారు. కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందిని, అధికారులను అడిగిన ఫలితం లేకపోవడంతో గురువారం జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ సూర్యనారాయణ ఫిర్యాదు చేశారని తెలిపారు. విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ



వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని తాళ్లపహాడ్ సెంటర్ వద్ద గురువారం వెంకటాపురం ట్రెయినీ ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలివేశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు.

ములుగు: జాకారంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఏటూరునాగారం: రజకవాడలో..



ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ వీరత్వం స్ఫూర్తి దాయకమని పలువురు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం అధికారులు, పలు సంఘాల, పార్టీల నాయకులు, పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులను, పెత్తందారులను, రజాకారుల అన్యాయాలను అక్రమాలను ఎదిరించిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు.
– సాక్షి నెట్‌వర్క్



ఎస్ఎస్ తాడ్వాయి: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ రవీందర్



ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద..



ఎస్ఎస్ తాడ్వాయి: చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొన్న మహిళలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మహితాపురం, పాత్రాపురం, మంగవాయి, ఉప్పేడు, మల్లాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్నేహ, ఆశీష్, వినయ్, సిబ్బంది మనోహర్ తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల నిరసన



నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

వాజేడు: మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో చిన్న చిన్న విషయాలను కారణంగా చూపుతూ ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపి విధులకు హాజరైనట్లు తెలిపారు. చిన్న చిన్న విషయాలకు తమను ఇబ్బంది పెట్టొద్దని ఎంపీడీఓ విజయకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ధర్మపురి శ్రీనివాస్

మంగపేట: వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా కృషి చేస్తామని మంగపేట మండల సీనియర్ జర్నలిస్టుల సంఘం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు ధర్మపురి శ్రీనివాస్, నిమ్మగడ్డ శ్రీనివాస్ అన్నారు. మండల సీనియర్ జర్నలిస్టుల సమావేశం సీనియర్ జర్నలిస్టు ఎర్రం స్వామి అధ్యక్షతన మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మగడ్డ శ్రీనివాస్, సభ్యులుగా ఇప్పలపల్లి రమేశ్, అక్కపెల్లి రాజేష్, పల్లపు రమేష్, వడ్లకొండ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, మటం రమేష్, కల్లె బోయిన శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, ఇసాక్, మార్త సాంబయ్య, కుర్మిళ్ల శ్యామ్, నల్లూరు వేణుమాధవ్, ఇప్పాల నరేష్, వడ్ల కొండ వీరయ్య, రఫీ, అక్కపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం..



ఏటూరునాగారం : ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు



గోవిందరావుపేట: పరామర్శిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఏటూరునాగారం: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొండాయి గ్రామంలో ఇటీవల నాగరాజు మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గోగుపల్లికి చెందిన యాలం రాంబాబు మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.21వేలు ఆర్థిక సాయం, బియ్యం తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, కిరణ్, భాస్కర్‌బాబు, చంద్రబాబు, పాయం రాకేష్, సాగర్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, భోజారావు, రామకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

గోవిందరావుపేట: బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎళ్లవేళల అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన పార్టీ సినియర్ నాయకుడు ఉట్ల మోహన్ అనారోగ్యంతో భాదపడుతుండగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ, పూర్ణచందర్, గట్టయ్య, వెంకన్న, ఓదెలు, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు హద్దుల ఏర్పాటు



హద్దులు ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

ములుగు: జిల్లాకేంద్రంలోని బండారుపల్లి క్రాస్ నుంచి జీవంతరావుపల్లి క్రాస్ వరకు రోడ్డు విస్తరణకు గానూ ఆర్ఐ విజేందర్, గ్రామ పంచాయతీ ఈఓ పెంట రఘు, ఆర్ అండ్ బీ ఏఈ రాకేష్, సర్వేయర్ సుచిత్ర, అధికారులు గురువారం హద్దులను ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ రోడ్డుకు ప్రభుత్వం కిలో మీటరు రోడ్డు విస్తరణకు రూ.6 కోట్లు మంజూరు చేయగా మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇప్పటికే ఉన్న రోడ్డుకు ఇరువైపులా 45 మీటర్ల మేర మొత్తం 90 మీటర్ల మేర రోడ్డును విస్తరించనున్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్డు, ఎమ్మార్వో రోడ్డులో రూ.కోటి 40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీసీఈఓ, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలిద్దాం..

కాళేశ్వరం: ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలిద్దామని ఎంపీడీఓ కే.వెంకటేశ్వర్లు అన్నారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ఉపయోగించడం వలన భూమి పైన ఒక పొర తయారై, దాని వలన మానవులు రోగాల భారిన పడి వివిధ రకాల జబ్బులకు కారణం అవుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇక నుంచి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో కాళేశ్వరం దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గందెసిరి మధుసూదన్ పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ



మందు పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

వెంకటాపురం(కె): మండల పరిధిలోని తిప్పాపురం గ్రామంలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండవ విడత దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాఘవులు, రాజేష్, మోహన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



క్రీడాకారులతో ఎంఈఓ దివాకర్

గోవిందరావుపేట: క్రీడల్లో గెలుపోములు సహజమని మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ అన్నారు. గురువారం మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి అండర్ 14, అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించిన క్రీడలకు ములుగు, వెంకటాపురం(ఎం), తాడ్వాయి, గోవిందరావుపేట మండలాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు హాజర్యరు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందించి దివాకర్ మాట్లాడారు. క్రీడాకారులు క్రమశిక్షణకు మారుపేరని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగునాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి యాలం ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్లు శరత్, నారాయణ, పీఈటీలు సతీష్, రాజు, రాంచందర్, నారాయణ, రవి, కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న తుమ్మల వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జగ్గన్నగూడెంలో సీపీఎం గ్రామ మహాసభ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని పోడు భూములకు పట్టాలు అందించకపోవడంతో ప్రభుత్వ ఫలాలకు దూరమవుతున్నారని అన్నారు. తునికాకు బోనస్ డబ్బులు అందని వారికి అధికారులు చొరవ తీసుకొని చెల్లించాలని అన్నారు. బొగ్గుల వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని అన్నారు. కాశిందేవిపేట నుంచి అంకన్నగూడెం రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా దబ్బకట్ల శోభన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం రాజేందర్, గఫూర్, గుండబోయిన రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న దళితులు

వాజేడు: కులం పేరుతో దళిత మహిళను దూషించిన వారిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని మాదిగ జాగృతి, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. అదే గ్రామానికి చెందిన ఖదీర్ అనే వ్యక్తి దళిత మహిళను లైంగిక వేధింపులకు గురి చేశాడని ప్రశ్నించిన దళిత మహిళను వలీ పాషా, అతని భార్య దుర్భాషలాడారని వారిపై చట్ట పరంగా చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నేతకాని కుల పెద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి మాదిగ జాగృతి జిల్లా నాయకుడు సాంబశివరావు, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ గొర్ల రాజేష్ హాజరై అండగా ఉంటామని ప్రకటించారు. జాడి రాజు, ఎమ్మరి ముత్తయ్య, కుమ్మరి బాబు, కుమ్మరి రమేష్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి



వెంకటాపురం(ఎం): వినతిపత్రం అందిస్తున్న నాయకులు



ఏటూరునాగారం: ఎంఈఓ మల్లయ్యను సన్మానిస్తున్న నాయకులు

వెంకటాపురం(ఎం): మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరుతూ ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి గజవెల్లి విష్ణుమూర్తి, జిల్లా కార్యదర్శి చెవుల మహేష్ తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సర్దుబాటు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వీరభద్రం అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఎంఈఓగా నూతనంగ బాధ్యతలను చేపట్టిన కొయ్యడ మల్లయ్యను ఎస్టీయూ నాయకులు సన్మానించి సమస్యలను వివరించారు. వంకుడోత్ రాంబాబు, అడప రాజేందర్, పోతు రాజశేఖర్, సుమన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పంపు ఆపరేటర్లకు శిక్షణ



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న ఏఈ శ్రీనివాసరావు



వాజేడు: శిక్షణ ఇస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాయలంలో గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పంపు ఆపరేటర్లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ లీకేజీలు, హ్యాండ్ రిపేర్స్, వాటర్ క్వాలిటీ టెస్టింగ్ సింగిల్ ఫెస్ మోటర్లు, త్రీ ఫెస్ మోటర్ల రిపేర్‌పై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ నెల 28 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మీషన్ భగీరథ ఇంట్రా వెంకటసతీష్, ఏఈ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాజేడు: మండలంలోని పంపు ఆపరేటర్లకు (మంచి నీటి సహాయకులు) గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. మిషన్ భగీరథపై ములుగు జిల్లా శాఖ నుంచి ఈ కార్యక్రమం నిర్వహించగా ఏఈ శైలజ, ములుగు విద్యుత్ ఆపరేటర్ విద్యుత్ సమస్యలు, వినియోగం, పరికరాల నాణ్యతలపై వివరించారు. విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో వర్షం పడితే ఎలాంటి రక్షణ చర్యలను చేపట్టాలో వివరించారు.